# శరత్ చంద్రికలు

– య. .కె.నాగేశ్వరరా )

A

అడల్ట్స్ ఓన్లీ



ఇవి–ఆ అమ్మాయి బాహ్య సౌందర్య రూపాలయితే, తన మనసులోని ఏ భావాన్నీ పైకి తెలుపకుండా గుంభనంగా వున్న పెదవులు ఆమెకు పెద్ద ఎస్సెట్.

''ఎక్స్‌క్యూజ్‌మి...''

ఊహా సముద్రంలో తల మునకలవుతూ, అలా ఎటో గాలివాటుకు కొట్టుకుపోతున్న మనోభావాలతో ఉద్రూతలూగుతున్న శరత్ ఉలిక్కిపడి, ఇహలోకంలోకి వచ్చాడు.

అంతదాకా ఆమె వైపే చూస్తున్న అతడు చూపులు మరచి ''ఎస్ మేడమ్'' అన్నాడు.

''నా చున్నీ..'' అంటూ క్రింది వైపు చూపిందా అమ్మాయి.

ఆమె చున్నీ చివరికొస భాగం, క్రిందికి వ్రేలాడుతూ అతని షూకింద పడి వుంది. అది గమనించాడతడు. వెంటనే కాలిని వెనక్కి లాక్కొని,

''వోహ్ సారీ'' అంటూ దానిని అందుకోవడానికి ముందుకు వంగాడు.

సరిగ్గా అప్పుడే ఆ అమ్మాయి కూడా వంగి తన చున్నీని అందుకోబోయింది.

నాంపల్లి స్టేషన్‌లో ట్రైన్ ఎక్కాడు శరత్.

తన బెర్త్ నెంబర్ చూసుకొని, సీట్లో కూర్చున్న అతను అప్రయత్నంగా ఎదుటి సీట మీద కూర్చున్న వ్యక్తి వైపు చూశాడు.

మంచున తడిసిన మం దారంలా...వెదురుకర్రల పందిరికి అల్లుకున్న సన్నజాజి తీగెలా. .అప్పుడే మబ్బుల తెరలను తొలగించుకొని బయటకు వచ్చిన ని ండు జాబిలిలా ఆమె...

చూడగానే, ఎక్కడో చూశాననిపించింది శరత్‌కు.

సభ్యతని కూడా మరచిపో యి, అర నిమిషం కంటే ఎక్కువ కాలమే కనురెప్ప వాల్చడం కూడా మానేసి, అ లాగే చూస్తుండిపోయాడు.

నీలం రంగు చుడీదార్ మీ ద, మెరిండా కలర్ చున్నీ.

కోలగా ఉన్న మోముపై అల్లరిచేస్తున్న ముంగురులు. నుదుటున పెసరబద్దంత మ్యాచింగ్ కలర్ స్టిక్కర్ బొట్టు. చిలిపిగా నవ్వుతున్న కళ్ళు. ఆ నవ్వుని కసరుతున్నాయనిపిం చేట్టున్న అందమైన కనుబొమలు...

''ఠాప్..'' ఒక్కసారిగా ఇద్దరి తలలు ఢీకొన్నాయి.

''వోహ్! అయాం సారీ! వెరీవెరీ సారీ!''

తన చేతికి చిక్కిన ఆమె చున్నీని అందించాడు శరత్.

ఆమె అతని తలని తాకిన తన నాజూకైన నుదుటిని రుద్దుకోవడానికి కుడి చేతిని పైకెత్తబోయేంతలో అది అలవోకగా అతని చెంపను తాకింది.

తలవని తలంపుగా జరిగిన ఆ సంఘటనలకు ఆమె భీతిల్లిపోగా, అతను మరోసారి ''అయాం రియల్లీ వెరీ సారీ..'' అనేశాడు.

శరత్ అలా 'సారీ' అని ఒకసారి, 'వెరీ సారీ' అని ఇంకోసారి, 'రియల్లీ వెరీ సారీ' అని ఈసారి పలకడంతో ఆమెలో భీతిపోయి హాయిగా, అందంగా నవ్వింది.

'వోహ్! ఫెంటాస్టిక్' తనలో తనే అనుకున్నాడు. 'ఎంతో అందమైన అమ్మాయి మోములో ఎంతటి అందమైన నవ్వు...అసలు ఇంత అందమైన నవ్వును ఆడవాళ్ళ మోములోనే వెలిగించిన భగవంతుడు మగవాళ్ళకు గొప్ప

అదృష్టాన్ని కలిగించాడు సుమా! .'

అతనందించిన చున్నీని రెండు భ జాల మీద సరిచేసుకొని, ''ఏమిటి సార్, ఎక్కడికో వెళ్ళిపోయినట్టున్నారే'' అ ంది చావిడామె చౌరవగా.

తేరుకున్నాడు శరత్.

''అబ్బే! అదేం లేదు..'' చెప్పడా కి ఇబ్బంది పడ్డాడు.

''సరే..సరే..మరోసారి 'మళ్ళీ ారీ' అనకండి. అదేచాలు'' ఈసారి ఆమె కళ్ళు చిలిపిగా, పెదవులకంటే అంద ంగా నవ్వాయి.

''వోహ్! యు ఆర్ వెరీ బ్రిలియ ంట్! ఇంతకీ ఎందాకా మీ ప్రయాణం?'' అడిగాడు.

''విజయవాడ. మరి మీరో?'' ఈసారి ఆమె అడిగింది.

''తణుకు..'' చెప్పాడు శరత్.

ఈలోగా ఆ కూపేలో మిగిలి ప్యాసెంజర్లు వచ్చి చేరారు. విండోకి దగ్గరగా జరిగాడు శరత్. ఆమె ఎదురు బెర్త్లో తనూ విండోవైపు జరిగి కూర్చుంది. కిటికీలోంచి బయటకు చూస్తున్న ఆమె ముఖంపై ముంగురులు ఆటలాడుకుంటున్నాయి. ట్రైన్ ముందు మెల్లగా, తర్వాత వేగంగా ప్రయాణి చసాగింది.

ఆమెను చూస్తున్నంతసేపూ ఇ కా అలానే చూడాలనిపించ మేమిటో అతనికి అర్థం కావడం లేదు.

ఎక్కడో చూసిన జ్ఞాపకం క డా అతన్ని వదలడం లేద . చల్లటిగాలికి కళ్ళు మూతలు పడుతుంటే కలల లోకంలోనికి వెళ్ళిపోయాడు శరత్.

రెండు గంటల తర్వాత–

''సార్! మీల్స్..'' అంటూ కే రింగ్ అటెండెంట్ పిలుపు తో కలల తీరం మంచి వాస్తవంలోనికొచ్చాడు.

ఎదురుగా ఆ అమ్మాయిని చూ సి, ''మీకు'' అన్నాడు.

''నో థాంక్స్! నేను నైట్ జర్నీ లో అరటిపండ్లు తప్ప వేరేవీ తినను..మీకు చెప్పుకోండి'' అంది.

శరత్ కేటరింగ్ అతనితో ''నో ప్లీజ్'' అని చెప్పేశాడు.

''అరే, తణుకు వరకూ ప్ర యాణమన్నారు. ఏమీ తినకుండానే!'' అడిగింది.

''అరటి పండ్లే నేనూ తింటా ను..''

''అచ్చా! అలాగయితే మీరు వాటిని కొనుగోలు చేయడ నికి ట్రైను దిగక్కర్లే. నా దగ్గరే ఉన్నాయి..'' అని చెప్పి, తన హొళ్ళోని క్యారీ బ్యాగులోంచి అరడజను పచ్చ అరటిపండ్లు తీసి అ నికందించింది.

''అన్నట్టు మరిచాను...నా రు శరత్. మీ పేరు చెప్పారు కాదు?''

''మీరు కూడా మీ పేరు ఇ ప్పుడేగా చెప్పారు. నా పేరు చంద్రిక..''

''వాహ్! వెరీ బ్యూటిఫుల్ నేమ్!''

''థాంక్యూ..తినండి..''

''థాంక్స్!'' ఆమె అందించిన అరటిపండ్లను ఆరగించడం ప్రారంభించాడు. ఆమె కూడా ఓ నాల్గు అరటిపండ్లు తిని, వాటర్ బాటిల్లో నీరు పైమూతలో వంపుకొని రెండు కప్పులు త్రాగి, శరత్కు ఇచ్చింది.

''థాంక్స్! మీకు చాలా రుణపడిపోతున్నాను..'' అన్నాడు.

''మీకు సారీలు, థాంక్స్‌లు స్టాక్ డైలాగుల్లా ఉన్నాయే, పదే పదే వాటినే రిపీట్ చేస్తున్నారు..''

''అయ్యో! అదేం లేదండీ..ఏదో ఫార్మాలిటీ, కర్టసీల కొద్దీ..''

''ఓహో! వీటికోసం వాటిని అదే పనిగా ఉపయోగించాలా?''

''సరేలెండి! ఇహ నుండి సారీకి బదులు క్షమించండని, థాంక్స్‌కు బదులుగా ధన్యవాదములని అంటాను..''

''అమ్మో! అది మరీ ప్రమాదం..'' నవ్వేసింది చంద్రిక.

''భామినీ చంద్ర బింబము వంటి నీ మోమున చంద్రకళలవోలె నవ్వెనుకదా ఈ దరహాసము...అందుకనే నేమో నీ మాతా పితరులు నీకు చంద్రిక యని కడు రమ్య నామధేయమును రచించితిరి..'' శరత్ హృదయం భావనా తరంగాలలో తేలియాడిందా క్షణం. ట్రైనులో మిగిలిన బెర్త్‌ల వారు నిద్రకుపక్రమించారు. మిడిల్ బెర్తులో చంద్రిక, ఎదురుగా పై బెర్త్‌లో శరత్‌లు చేరారు.

''గుడ్ నైట్..'' అంది ఆమె.

''సేమ్ టూయూ..'' చెప్పాడు శరత్.

బెర్త్‌కు అటువైపు ముఖం పెట్టి పడుకొంది ఆమె. ఆమె వైపునకే ముఖం పెట్టి తలక్రింద బ్యాగ్ పెట్టుకుని అటువైపే కన్నులార్పక చూస్తున్నాడు అతను.

పోతపోసిన అందాలరాశి చంద్రిక తన కళ్ళెదురుగా వున్నా అతని అంతరంగమంతా తను త్వరలో చూడనున్న అత్తకూతురు తలపులే నిండి ఉన్నాయి.

''తను చూసేసరికి పదేళ్ళ అమ్మాయి. ఈసరికి నిండుయవ్వన శోభలతో శోభత్తని మించిన అందాలతో మెరిసిపోతూ వుంటుంది'' అనుకున్నాడు.

''అవునూ...శోభత్త. అసలు అందమంతా ఆమె సొత్తేగా. ఏడెనిమిదేళ్ళ క్రిందట...ఆరోజా తలవని తలంపుగా జరిగిన సంఘటన తిరిగి శరత్ కళ్ళ ముంగిట సాక్షాత్కరించింది.

★★★

అమలాపురానికి దగ్గరలోని బండారులంక అంటే శరత్‌కు అంతా ఇంతా ఇష్టం కాదు. తనెందుకు ఆ వూళ్ళో పుట్టలేదని అనుకొనేవాడు ప్రతిసారీ. అందుకే అవకాశం దొరికినప్పుడల్లా ఆ వూరుకు



## బాడీ వోడర్‌ను తగ్గ ంచే ఆహారం

బాడీ వోడర్ చాలామందిని వేధిం సమస్య. దీనివల్ల నలుగురిలోకి వెళ్ళాలంటే ఎంతోఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యకి ప్రధాన కారణం శారీరక అశుభ్రత అ నుకుంటారు. ఇది తప్పు. ఎందుకంటే రోజుకి రెండుమూడుసా స్నానం చేసేవారు కూడా ఈ సమస్యతో బాధపడుతున్న దాఖల లు ఎన్నో వున్నాయి. బాడీ వోడర్ ఈ క్రింది కారణాల వల్ల సంభ వించవచ్చు.

స్థూలకాయం, ఆహారం తీసుకునే అలవాట్లు, వాతావరణం, అధిక ఉష్ణోగ్రత, మనం ధరించే వస్తులు. అంటే పాలిస్టర్ డ్రస్‌లు, మరీ బిగుతుగా ఉండే డ్ర ల వల్ల కూడా బాడీ వోడర్ సంభవించవచ్చు.

**ఆహారం కూడా కారణమే:–** శ రీరక దుర్గంధాన్ని ప్రేరేపించేటిలో మనం తీసుకునే ఆహారం డా ఎంతో ప్రభావం చూపిస్తుం ది. ముఖ్యంగా మసాలాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. వెల్లుల్లి, ఉల్లి జాతికి చెందినవి కూడా బాడీ వోడర్‌కు కారణమవుతాయి.

**ఆహారంతో నివారణ సాధ్యమే:–** పోషకాహారము, బాలెన్స్‌డ్ డైట్ ద్వారా చాలావరకు ఈ సమస్యను నివారించవచ్చు. 20 శాతం ప్రొటీన్స్, 20 శాతం క్రొవ్వు పదార్థాలు లభించేలా చూసుకోవాలి. యాపిల్స్, క్యారెట్స్, ముల్లంగి తీసుకుంటే చాలావరకు ఈ సమస్య పరిష్కారమవుతుంది.

**తినకూడనివి:–** బాడీ వోడర్‌తో బాధపడేవారు చాక్లెట్స్, గింజలు, గ్రుడ్లు, సోయాబీన్స్ లాంటివి తీసుకోకూడదు.

పైన చెప్పిన ఆహారం తీసుకుంటూ రోజుకు రెండు పూటలా స్నానం చేయడం, డియోడ్రెంట్స్ వాడటం చేస్తే చాలావరకు ఈ సమస్యను అధిగమించవచ్చు. అప్పటికీ పరిష్కారం కాకపోతే వెంటనే డాక్టర్‌ని సంప్రదించడం చాలా అవసరం.

–ఆద్వెల్ల

ప్రయాణమై పోతుంటాడు.

కోనసీమ అందాలకు, కొత్త కోకల నేత పనికి పట్టుగొమ్మలాంటి ఆ వూర్లో మేనత్త ఇల్లంటే మరీ ఇష్టం. ఒక్క అత్తే కాదు, మామయ్య, అత్తకొడుకు సురేష్, అత్తకూతురు చిన్ని...అందరూ ఇష్టమే.

బండారులంకలో విశాలమైన లంకంత ఇల్లు వాళ్ళది.

వాస్తుకు తగ్గట్టుగా తూర్పు ముఖ ద్వారాలతో ఆరు గదుల ఇల్లుంటే, అంతకు మూడింతలుగా పెరడు. ఆ పెరటి నిండా జామ, సీతాఫలం, సపోటా, పనసచెట్లు, ఇంకా రకరకాల పూల మొక్కలు..

ఆ వూరు వెళితే కాలక్షేపానికి కొరత వుండేది కాదు శరత్‌కి.

బాగా చిన్నప్పుడు తల్లిదండ్రులతో వెళ్ళేవాడు. పదేళ్ళ వయసు దాటగానే, వాళ్ళు వెంట వచ్చినా రాకపోయినా తానే ఒంటరిగా తణుకు నుంచి ఆ వూరికి ప్రయాణమైపోయేవాడు.

శరత్ తల్లిదండ్రులు కూడా ఒక్కగానొక్క కొడుకనే గారాబంతో ఎప్పుడూ వద్దనే వారు కాదు. అయినా అతను వెళ్తున్నది మేనత్తగారి ఇంటికే కదా అని సరి పెట్టుకొనే వారు.

శరత్ టెన్త్ పరీక్షలు రాసిన తర్వాత ఎప్పటిలాగే బండారులంక వెళ్ళాడు. ఆరోజు అతనికి శోభత్తే ఎదురు వచ్చింది.

''రావోయ్! అల్లుడూ...మంచి సమయానికే వచ్చావు. మీ మామయ్యా పిల్లలూ ముఖ్యమైన వారింటి పెళ్ళికి వెళ్ళారు. రేపు మధ్యాహ్నానికిగానీ దిగరు. ఈలోగా ఈ లంక ఇంటిలో నాకు కాలక్షేపమెలాగాని అనుకుంటున్నాను. దేవుడ్లా నువ్వొచ్చావు..'' అందామె.

ఇంట్లో మిగిలిన వారు లేరన్న సంగతి తెలిసి ప్రాణం ఉసూరనినా, తాను వచ్చినందుకు అత్తలో కలిగిన సంతోషాన్ని ఆవిరి చేయడం ఇష్టం లేక నవ్వాడు శరత్.

''స్నానం అదీ కానీయ్... వేడివేడిగా భోజనం వడ్డిస్తాను. సెలవులంతా ఇక్కడే వుందువుగానీ, నీతో కలిసి ఆటలు ఆడాలని సురేష్, చిన్నీ తెగ ఆత్రంగా ఉన్నారు కూడా. నువ్వు నిన్నే దిగి వుంటే, మిమ్మల్ని వుంచి, నేనూ, మీ మామయ్యా వెళ్ళి వుండే వాళ్ళం పెళ్ళికి...''

''ఇప్పుడు మాత్రం ఏం పనిగిందిలే అత్తా! నేనుంటాను. నువ్వు వెళ్ళ రాదూ..''

''సర్లే!..వేసవి సెలవులకొచ్చిన అల్లుణ్ణి ఇంట్లో వదిలి, తిండీతిప్పలు చూడకుండా తగుదునమ్మా అంటూ వచ్చానని మీ మామయ్య చేత తిట్టించడానికా ఏం? ఈరోజు తెల్లవారితే అంతా ఇంట్లోనే ఉంటాం..'' అని వంట గదిలోకి నడుస్తూ చెప్పేసింది. చేసేదిలేక స్నానం చేయడానికి బాత్‌రూమ్ వైపు కదిలాడు శరత్.

స్నానం, భోజనం అయిన తర్వాత కాసేపు కునుకుతీసి, మధ్యాహ్నం బడలిక తీర్చుకొని, సాయంత్రం మరోసారి స్నానాదులు కానిచ్చి కాలక్షేపం కోసం బయటకు వెళ్ళి వీధులు చుట్టొచ్చాడు శరత్.

దీపాలవేళ. నేరుగా ఇంటిలోకి నడిచాడు. లోపల ఎలాంటి సందడి లేదు. 'అత్తయ్యేమయ్యిందబ్బా!' అనుకున్నాడు. వంటగది, హాలు, అన్నీ గాలించి, పడకగది ముందుకొచ్చాడు. సగం వేసిన తలుపు సందులోంచి కనిపించిన దృశ్యం శరత్‌ని నిరుద్ధుణ్ణి చేసింది.

నూనూగు మీసాల నూత్న యువ్వనంలోనికి అప్పుడప్పుడే అడుగు పెడుతున్న శరత్ శరీరంలోని నరాలు ఆ దృశ్యానికి బిగుసుకోవడం ప్రారంభించాయి.

సృష్టిలోని అందానికంతా ప్రాణం వచ్చి నిల్చుంటే ఎలా వుంటుందో అదే విధంగా బెడ్‌రూమ్‌లో మిర్రర్ టేబుల్ ఎదురుగా అప్పుడే స్నానం కానిచ్చి, టవల్‌ను ఎదపై భాగం నుంచి, మోకాలు ఎగువ వరకూ చుట్టుకొని నిల్చున్న శోభత్త రూపం శరత్‌ని కదలనీయలేదు.

కేవలం కొద్ది క్షణాలే అయినా, సంపూర్ణమైన స్త్రీత్వం నిండిన స్త్రీని అలా చూసెరుగని శరత్ శరీరం పెనుగాలికి వణికిన చిగురుటాకయ్యింది. ఆ షాక్ నుంచి తేరుకొనేంతలో...''ఏమిట్రా! ఆ పని...తప్పు కదూ!..'' అంటూ అత్త నోటి నుంచి వెలువడ్డ గద్దింపు కొరడా దెబ్బలా అతన్ని తాకింది.

గుండెనెవరో పట్టి పిండుతున్నట్టు ఫీలయ్యాడు ఆ క్షణం. అక్కడ్నుంచి కదిలి పరుగు పరుగున హాల్లోకి వచ్చి అలాగే నేలమీద కూలబడిపోయాడు.

'తనెంత తప్పు పని చేశాడు? ఆ దృశ్యం కనిపించిన వెంటనే చూసీ, చూడనట్లు కదిలి వెలుపలికి రాకుండా, ఎందుకలా శిలాప్రతిమలా వుండిపోయాడు? ఈ సంఘటన ఎవరికైనా తెలిస్తే తననంతా ఏమనుకుంటారు? అసలు...అత్తయ్య తననెలా భావిస్తుంది? ఆమె ముఖం తను చూడగలడా? తన ముఖాన్ని ఆమెకు చూపించడం ఎలా?..'

అంతరంగ మథనంతో కొట్టాడుతున్న శరత్ భుజం మీద చల్లని చెయ్యి, అమృత హస్తంలా పడింది.

''జరిగిందేదో జరిగిపోయింది. నీ వయసుకిది సహజమే. కానీ, ఇందులో నీ తప్పు లేశమంత కూడా లేదు. నేనే అజాగ్రత్తతో తలుపులు మూయకుండా నా పనిలో నేనున్నాను. అయినా, మేనత్తనేగా...తప్పులేదులే, బాధపడకు..లే..''

జరిగింది శరత్ బుద్ధిపూర్వకంగా ప్రవర్తించినందున కాదని, యాదృచ్ఛికంగా జరిగిపోయిన దానికి అతడగాడు మానసికంగా కృంగిపోయి ఏ అఘాయిత్యానికీ పాల్పడకూడదని ఆమె అనునయించింది.


అయినా శరత్ మనసు నెమ్మది పడలేదు. కూర్చున్న చోటు నుంచి దిగ్గున లేచి, అత్త ముఖం వంక చూడకుండా లోపలికి నడిచి తన లగేజీనందుకున్నాడు. కంగారుగా, అతని వెనకే కదిలిన ఆమె శరత్ ప్రవర్తనకు ఆశ్చర్యపోయింది.

''ఎక్కడికీ..అయ్యో..నా మాట వినరా శరత్..'' అంటూ వెళ్ళిపోబోతున్న అతన్ని నిలువరించబోయింది. కానీ, అతను ఆగలేదు. శూన్యంలోకి ముఖాన్ని పెట్టి, ''సారీ అత్తా! నా ప్రవర్తనకు నాకే సిగ్గుగా ఉంది. ఆ క్షణం నన్ను దెయ్యం పట్టిందేమో?! అందుకే ఇక్కడ ఉండలేక వెళ్ళిపోతున్నాను. నాలో దెయ్యాన్ని వదిలించుకున్నాక ఎప్పుడన్నా వస్తాను..''

బ్యాగు భుజాన తగిలించుకొని, వేగంగా కదిలి వెళ్ళిపోతున్న శరత్ వంక చిత్తరువై చూస్తూ వుండిపోయింది ఆమె.

ఇది జరిగిన తర్వాత ఆమె, ఆ కుటుంబ సభ్యులు చాలాసార్లు తణుకులో అన్నగారింటికి వెళ్ళారుగానీ, అక్కడ మాత్రం శరత్ ఎప్పుడూ కనిపించలేదు.

ఆరోజు తర్వాత, ఇంటికి వెళ్ళిన శరత్ తల్లిదండ్రులతో పోరి హైదరాబాద్‌లోని మేనమామ ఇంటికి వెళ్ళిపోయాడు. మేనత్తగారింటికి వెళ్తే రోజుల తరబడి వుండే వాడు కాస్తా ప్రొద్దుట వెళ్ళి, రాత్రికి తిరిగి రావడమే కాక,



అర్ధాంతరంగా హైదరాబాద్ ప్రయాణమవ్వడం వారికి అర్థం కాలేదు. పైగా పట్టుదల వస్తే ఉడుంకంటే బలవంతుడన్న సంగతి తెలిసి ఊరుకుండిపోయారు.

అలా వెళ్ళిన శరత్ హైదరాబాద్‌లోనే ఇంటర్, డిగ్రీలనే కాదు, పిజికోర్సు కూడా పూర్తి చేశాడు. ఎక్కడున్నా కొడుకు ప్రయోజకత్వమే ఆశించిన అతని తల్లిదండ్రులు కూడా, ఇక్కడుండి అటూ ఇటూ తిరగడం కాకుండా తనంత తానుగా దూరంగా వెళ్ళి ఎదుగుతున్న కొడుకు మనస్తత్వానికి మురిసిపోయారు.

ఈమధ్యకాలంలో అతనికవసరమైనవన్నీ పంపడం, అప్పుడప్పుడు వెళ్ళి చూసి రావడం జరిగింది కానీ, శరత్ ఇటు తణుకుగానీ, అటు బండారులంక గానీ వెళ్ళలేదు. 'అల్లుడు గిల్టీగా ఫీలవుతున్నాడని, మానసిక పరిపక్వత ఏర్పడిం తర్వాత, అప్పటి తన ప్రవర్తనలో వాస్తవం గ్రహించాక అతనే ఈ ఇల్లు వెదుక్కుని మరీ వస్తాడని' శోభ కూడా మిన్నకుండిపోయింది.

ఇప్పుడు శరత్ కామర్స్‌లో పిజి చేసి, హైదరాబాద్‌లోనే పెద్ద ప్రైవేటు కంపెనీలో ఐదంకెల జీతగాడయ్యాడు. పూర్తిగా ఎదిగిన తర్వాత ముందుగా గుర్తు వచ్చిందతనికి తన శోభత్తే. అలాగని ఇప్పటిదాకా ఆమెను మరిచిపోయాడని కాదు. ప్రతి క్షణం ఆమే గుర్తు వచ్చేది శరత్‌కు.

ఆరోజు జరిగిందానికి ఆమె తిట్టి, కొట్టి, నానా అల్లరి చేస్తే పరిస్థితి వేరుగా ఉండేదే! కానీ 'జరిగింది నీ తప్పు కాదు, నేనే అజాగ్రత్తతో తలుపులు మూయలేదు. అయినా నీ వయస్సుకిది సహజం' అనడమే అతని అంతరంగమంతా నిండిపోయింది.

ఆ క్షణం గిల్టీగా ఫీలయినా, తర్వాత తన కుర్రతనం చేష్ట తాలూకు ప్రభావం తనని మరింత కృంగదీయకుండా వాళ్ళకి దూరంగా వెళ్ళిపోయాడు. ఇప్పుడు ఊహాతీతంగా ఎదిగాడు. అందుకు కారణం ఆనాటి శోభత్తే! కనుక, 'ఆరోజు తెలిసీ తెలియక అనాలోచితంగా ప్రవర్తించిన కుర్రాడు వీడే! కనీసం ఇప్పుడయినా మెత్తగా తిట్టత్తా!' అని అడగాలని అనిపించి, అందుకే ఎనిమిదేళ్ళ తర్వాత ఆ ఇంటికి ప్రయాణమయ్యాడు.

★★★

తెల్లగా తెల్లారింది శరత్ మనసులాగే.

కళ్ళు విప్పినంతనే ఎదురుగా ఉన్న మిడిల్ బెర్త్ ఖాళీగా కనిపించడంతో ఉలిక్కిపడ్డాడు. 'తను విజయవాడ వరకే అంది కదూ' గుర్తొచ్చిందతనికి. మనసెందుకో తీయని బాధతో మూల్గింది.

'తనను నిద్ర లేపి, చెప్పకుండా వెళ్ళిపోయిందే...రైలు ప్రయాణాలింతే కదా!' అనుకున్నాడు. అలా అనుకున్నా ఆమె మోము, ఎక్కడో చూసిన జ్ఞాపకం మాత్రం శరత్ మనస్సును వీడిపోలేదు.

ట్రైను తణుకు చేరాక, భారంగానే దిగాడు. ఇల్లు చేరిన కొడుకుని ఆనందంగా ఆలింగనం చేసుకున్నారు అతని పేరెంట్స్.

ఉద్యోగం సంగతి చెప్పగానే ఎంతో సంతోషించారు.

''అమ్మా! శోభత్త ఇంటికెళ్ళొస్తా! వాళ్ళందర్నీ చూడాలనుంది'' వచ్చిన వెంటనే బండారులంక ప్రయాణమవుతున్న కొడుకుని ఆశ్చర్యంగా చూశారు.

అప్పుడెప్పుడో అక్కడ్నుంచి తిరుగుటపాలా గిరుక్కున తిరిగొచ్చిన వాడు, ఈరోజు అక్కడికే ఆత్రుతగా వెళ్ళబోవడం వారికి అర్థం కాలేదు.

★★★

''అత్తయ్యా!'' అంటూ పరిచితమైన పిలుపు వినబడగానే లోపల్నుంచి బయటకు వచ్చిన ఆమె ముఖంలో ఆనందం అర్ణవమైంది.

''శరత్...నువ్వు...నువ్వేనా...'' అడుగుతోంది ఆమె. తన ఎదురుగా నిలిచిన శోభత్తను చూసినంతనే రైలులో కలిసిన అమ్మాయిని 'ఎక్కడో చూసిన జ్ఞాపకం' కాస్తా గుర్తుకొచ్చింది అతనికి.

'ఆమె అచ్చంగా శోభత్తకి ప్రతిబింబంలా వుంది. అంటే చిన్ని...వోహ్...మై గుడ్‌నెస్!' అనుకున్నాడు.

''నేనేనత్తా! శరత్‌నే, అది సరేగానీ, చంద్రికేది?''

''ఓహో...దానికోసం వచ్చావుగానీ, మాకోసం కాదన్నమాట. ఆరోజు అలా పారిపోయిన నిన్ను, ఈరోజు మా ఇంటి వైపు పరుగెత్తుకు వచ్చేలా చేసింది నీ మరదలేనన్న మాట...''

సరిగ్గా అప్పుడొచ్చారు అక్కడికి శరత్ మావయ్య, సురేష్, చంద్రికలు.

''చంద్రికా!..చిన్నప్పుడెప్పుడో చూశాను నిన్ను. అందుకే ట్రైనులో ఎక్కడో చూసిన జ్ఞాపకం తప్ప, వాస్తవం గుర్తు రాలేదు. అయినా నన్నెలా గుర్తుపట్టావు?'' అడిగాడు సంభ్రమంగా.

''నువ్వెలా హైదరాబాదెళ్ళి మీ మావయ్యగారింట ఉన్నావో, నేనూ అదే వూర్లో మా అత్తమ్మగారింట వుండి చదువుతున్నాను. మీ నాన్నగారు, అదే మా అంకుల్ ఇచ్చిన నీ అడ్రస్ ప్రకారం నిన్ను ఐడెంటిఫై చేశాను. దొరగారు ఇటువైపు మనసు తిరిగి తణుకు ప్రయాణమవుతున్నారని తెలుసుకొని, నేనూ ప్రయాణమయ్యాను. అదీ సంగతి!''

''మరి...విజయవాడలో ఎందుకు దిగిపోయావు?''

''నీక్కాస్త టెన్షన్ ఇద్దామనీ..'' అంది చంద్రిక నవ్వుతూ.

తనూ హాయిగా నవ్వేశాడు శరత్.

''అది సరే! ఇప్పుడు కూడా పారిపోతావా అల్లుడూ?..'' శోభత్త అడిగింది.

''నిలువెత్తు నీ ప్రతిబింబం చంద్రిక నన్నా పనిచేయ నీయదులే అత్తా..''

ఆ మాటతో అక్కడంతా శరత్ చంద్రికలు వెల్లువలెత్తాయి వారి మనసుల్లాగే-స్వచ్ఛతతో నిండి.

★







